ఇస్రో శత ప్రయోగానికి సన్నద్ధం...
29న జీఎస్ఎల్వి - ఎఫ్ 15 ప్రయోగం...



ప్రజాశక్తి-సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శత ప్రయోగానికి సన్నద్ధం అవుతోంది. ఈనెల 29న తేదీన 06.23 గంటలకు ప్రయోగించడానికి సర్వం సిద్ధం చేశారు. జీఎస్ఎల్వీ ఎఫ్- 15 రాకెట్ ద్వారా నావిగేషన్ కు సంబంధించిన ఎన్ వి ఎస్-02 ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. ఈ ఉపగ్రహం ద్వారా భారత భూభాగం లోనూ, భూభాగం తీరం నుండి 1500 కిలోమీటర్ల వరకు నావిగేషన్ సిస్టం వినియోగదారులకు అందుబాటులోకి తీసుకుస్తుంది.

పీకల్లోతు నీటిలో...

'కడసారి' కష్టాలు

టెన్షన్ టెన్షన్‌గానే చివరి మజిలీ

గుప్పెడు మట్టికి దాయాదులు దూరం

చివరి మజిలీ ఆ గ్రామానికి టెన్షన్ టెన్షన్... ఎందుకంటే వర్షాకాలంలో స్వర్ణముఖి నదిలో పాడె పట్టుకుని వెళ్లడమంటే సాహసమే మరి.. మెడలోతు నీటిలో మనిషి నడవడమే కష్టం. అలాంటిది పాడెను పట్టుకుని వెళ్లాలంటే ఆ కష్టం 'మోసే'వానికే తెలుస్తుంది.. దాయాదులు కొంతమంది మెడలోతు నీటిలో ఆవలి గట్టుకు వెళ్లలేక నీళ్లల్లో దిగి కాళ్లు కడుక్కుని కడసారి చూపు చూసుకుని వెళ్లిపోయే పరిస్థితి. కనీసం గుప్పెడు మట్టి వేయలేకపోతున్నామన్నది వారి ఆవేదన. పాలకులు చెప్పే 'విజన్'కు క్షేత్రస్థాయిలో 'వాస్తవానికి' పొంతన లేకుండా ఉంటోంది.

ప్రజాశక్తి -ఏర్పేడు

ఎండి పుత్తూరు గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించాలంటే పడరాని కష్టాలు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ నాటికీ స్మశానవాటికకు ఎటువంటి స్థలమూ లేదు. అనాదిగా గ్రామం పక్కనే ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది ఒడ్డున దహన సంస్కారాలు నిర్వహించేవారు. ఇటీవల వర్షాలకు నదిలో నీటి ప్రవాహం అధికమై, నది దాటటానికే వీలు లేని పరిస్థితి. గ్రామంలో గురువారం 98 సంవత్సరాల చింత పుట్టాలమ్మ మరణించడంతో శుక్రవారం ఉదయం దహన క్రియలు నిర్వహించుటకు స్వర్ణముఖి నది వద్దకు వెళ్ళగా అవతల నది ఒడ్డుకు మెడలోతు నీటి ప్రవాహంలో వెళ్లలేక నానా ఇబ్బందులు పడి ఎలాగోలా దహన క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనీసం దాయాదులు కూడా స్వర్ణముఖి నది అవతల ఒడ్డుకు వెళ్లలేక ఇవతలే చేరుకుని చివరి చూపు చూసుకొని గుప్పెడు మట్టి వేయుటకు నోచుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతూ తమ గ్రామానికి ఎపుడు ఈ స్మశాన కష్టాలు తీరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో నీటి ప్రవాహం ఉన్నప్పుడు ఎవరైనా చనిపోతే నదీ ప్రవాహంలో వదిలేసే పరిస్థితి వస్తుందని, అలాంటి దుస్థితి రాకూడదని గ్రామస్తులు వారి బాధను వ్యక్తపరిచారు. ఇకనైనా అధికారులు, నాయకులు తమ గ్రామ స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని, చివరి మజిలీ కష్టాల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తుల కోరుతున్నారు.

గురువారం ఎండి పుత్తూరు గ్రామస్తుల సాహస 'శవ'యాత్ర

పాఠశాల విద్యను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్, యంత్రాంగం

పాఠశాల విద్యను బలోపేతం చేయాలని, తద్వారా బాల బాలికల మధ్య అసమానతలు రూపుమాపాలని అమర హాస్పిటల్ ఎండి డాక్టర్ గౌరినేని రమాదేవి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన విభాగం, న్యాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఐసిఎస్ఎస్ఆర్, సదరన్ రీజనల్ సెంటర్ ఆర్థిక సహకారంతో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వర్సిటీ, హ్యుమానిటీస్ బ్లాక్– 2, న్యాయ విభాగంలోని డిజిటల్ క్లాసు రూమ్ లో 'లింగ అంతరాన్ని తగ్గించడం, పని ప్రదేశంలో లింగ సమానత్వాన్ని స్థాపించడం"అనే అంశంపై జాతీయ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన అమర హాస్పిటల్, తిరుపతి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ ప్రాథమిక విద్య స్థాయి నుండే బాల,బాలికల మధ్య లింగ అసమానతలు వుంటున్నాయనీ, ఈ అంతరాలను నిర్మూలించడానికి, పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికై ప్రభుత్వం చర్యలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గహ నిర్వహణ, పిల్లల పెంపకం, రక్షణ లేకపోవడం, సాంస్కృతిక విశ్వాసాలు, మూస ధోరణులు మొదలైన అడ్డంకుల కారణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవసరమైన శిక్షణను పొందే అవకాశాలను మహిళలు కోల్పోతున్నారన్నారు. నాయకత్వం, నిర్ణయాధికారం, విధాన రూపకల్పనలో మహిళల భాగస్వామ్యం ఉన్నప్పుడే సామాజిక దురాచారంగా తరతరాలుగా కొనసాగుతున్న లింగ వివక్షను రూపుమాపగలమన్నారు. విశ్వవిద్యాలయ ఇన్చార్జ్ విసి ఆచార్య వెన్నెం ఉమ మాట్లాడుతూ స్త్రీ, పురుషులు ఇరువురూ సమానమని, పాత్రల నిర్వహణ, బాధ్యతలను స్త్రీ, పురుషులు సమానంగా నిర్వర్తించినప్పుడే లింగ సమానత్వం సాధ్యపడుతుందన్నారు. మహిళల హక్కులు, చట్టాలు, పథకాలు, అవకాశాల పట్ల అవగాహన పెంపొందించుకొని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర డైరెక్టర్ ప్రొఫెసర్ సి. వాణి, సెమినార్ డైరెక్టర్, మహిళా అధ్యయన విభాగాధిపతి డాక్టర్ నీరజ, సెమినార్ కో డైరెక్టర్స్ డాక్టర్ శ్రీరజనీ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

- నాగలాపురంలో... ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీలత ఆధ్వర్యంలో పిచ్చాటూరు ఐసిడిఎస్ శ్రీదేవి అధ్యక్షతన సభ నిర్వహించారు. పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా స్త్రీలకు ఉపాధి అవకాశాలు ఉన్నందున విద్యార్థినులు ఉన్నత చదువుల్లో పోటీ పడి గర్వించదగిన స్థాయిలో ముందుకు సాగాలన్నారు.

- గూడూరుటౌన్‌లో.. మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణరెడ్డి పాల్గొన్నారు. ఐసిడిఎస్ అధికారి మెహబూబీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివజ్యోతి పాల్గొన్నారు.

- పుత్తూరు టౌన్‌లో... బాలికలపై దురాగతాలను అరికట్టాలని డాక్టర్ కందేరి శ్రీదేవి అన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ సాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో మాట్లాడారు. బాలికల వికాసానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎ.దేవకి, వి.వాసవి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

- ఏర్పేడులో... పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మంది బాలికలు చదువుతున్నప్పటికీ చాలా కాలంగా బాలికలకు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ఎంపి మద్దెల గురుమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. రూ. 5లక్షల నిధులను కేటాయించడంతో పాఠశాల కమిటీ మాజీ చైర్మన్

బాలికా దినోత్సవ సభల్లో వక్తలు

చంద్రశేఖర్ నాయుడు, రాజా మరుగుదొడ్ల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు.పంగూరు, పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎంఇఒ 2 దయాకర్ 'ఆడపిల్లలను చదవనిద్దాం... ఎదగనిద్దాం' అంటూ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ శిరీక్ష పాల్గొన్నారు.

- తిరుపతి (మంగళం)లో... తిరుపతి నగర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్యా శివశంకర్ నాయక్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించారు. ప్రధానోపాధ్యాయురాలు రేవతి పాల్గొన్నారు.

- రేణిగుంటలో.. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, రాస్ చైల్డ్ అండ్ ఫండ్ సంయుక్త ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలో డిసిపిఒ శివశంకర్ పాల్గొని ప్రసంగించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, రాస్ బాలాజీ బాల వికాస్ ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధిని, జెవివి నాయకులు ఒ.వెంకటరమణ పాల్గొన్నారు.

- కెవిబిపురంలో... ప్రజా ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో రాగిగుంట హైస్కూల్లో సభ జరిగింది. ప్రోగ్రాం కోఆర్డినేటర్ చించు రామిరెడ్డి, మండల కోఆర్డినేటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ మాతృమూర్తిగా పిలవబడే ఆడపిల్ల సమాజంలో జరిగే దురాచారాలకు, బాల్యవివాహాలకు అంతమవకూడదన్నారు. హెచ్‌ఎం మోహన్‌బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు గురైన...

చిన్నారిని పరామర్శించిన చిత్తూరు ఎంపీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

నగరి మండలం కావేటిపురం దళితవాడలో లైంగిక వేధింపులకు గురైన చిన్నారిని తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం పరామర్శించారు. పసిపాప ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం అన్నారు. మానవీయ కోణంలో చూడాల్సిన చిన్నారి విషయాన్ని రాజకీయం చేయడం సబబు కాదు అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, చిన్నారి విషయాన్ని సీరియస్ గా తీసుకుంటాం అని తెలిపారు. చిన్నారి పై అత్యాచారం జరిగిందా అన్న విషయాన్ని వైద్య పరీక్షలు అనంతరమే వెల్లడిస్తాం అని ప్రకటించారు.

ఎస్పీ హర్షవర్ధన్ రాజు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తిరుపతి జిల్లా ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత ఉన్న ప్రాంతమని, శాంతిభద్రతలను ప్రజల సహకారంతో పరిరక్షిస్తానని చెప్పారు. నిబద్ధతతో సిబ్బంది విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. తిరుపతి జిల్లాకు మళ్లీ సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తిరుపతికి రోజూ భక్తులు వచ్చి వెళుతుంటారని, వారికి సేవ చేయడం పోలీసుల కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో పోలీసు సిబ్బంది అందరూ విధులను క్రమశిక్షణతో నిర్వహించాలన్నారు. మార్పు అనేది తాను ముందుగా చెప్పలేనని, పనులు చేసి చూపిస్తానన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతల విషయంలో గాంజా, ఓపెన్ బూసింగ్, విజిబుల్ పోలీసింగ్, వీటిపై అధిక ప్రాముఖ్యత తీసుకుంటానని తెలిపారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నెల్లూరు నగరం వేదికగా ఫిబ్రవరి 1–3 తేదీల్లో జరిగే సీపీఎం రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలంటూ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు భారీ ర్యాలీ అనంతరం గొప్ప బహిరంగ సభ ఉంటుందని నాగరాజు తెలిపారు. ఈ బహిరంగ సభకు పార్టీ ఆల్ ఇండియా పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ, బీవీ రాఘవులు, బందాకారత్ హాజరవుతున్నట్లు చెప్పారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన, విధానాలపై చర్చించి భవిష్యత్తు ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలకు కార్యకర్తలు, సానుభూతి పరులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ఏరియా కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, వెలివేంద్రం, గురునాథం, చుట్టు గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దావోస్‌కు పవన్‌ను ఎందుకు తీసుకెళ్లలేదు

మాజీ మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

దావోస్ పర్యటనకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను వదిలేసి, సొంత కొడుకు నారా లోకేష్‌ను ఎందుకు తీసుకెళ్లారని, కేవలం నేషనల్ మీడియాలో తన కొడుకును ప్రమోట్ చేసుకోడానికే దావోస్ పర్యటన ఉపయోగపడిందని మాజీ మంత్రి ఆర్‌కె రోజా విమర్శించారు. నగరిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ పక్క రాష్ట్రమైన తమిళనాడుకు పెట్టుబడులు వస్తే, మీరు కట్టుకథలతో తిరిగి వచ్చారని ఎద్దేవా చేశారు. దావోస్‌లో నాలుగు లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని ఆశపడ్డారని, పక్క రాష్ట్రమైన తెలంగాణాకు లక్షా 32వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, మహారాష్ట్ర ప్రభుత్వం 15.7 లక్షల కోట్లు ఎంఒయు చేసుకుందని, 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ఏం సాధించారో చెప్పాలన్నారు తన కొడుకు నారా లోకేష్‌ను నేషనల్ మీడియాలో ప్రమోట్ చేసుకోడానికి ప్రయత్నం చేశారని, పెట్టుబడులు రాకపోవడానికి నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి లోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు ఈ నెల 26 న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్, తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య శుక్రవారం ఉదయం పరిశీలించారు. నగరపాలక సంస్థ, తుడ సంయుక్తంగా పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న ఏర్పాట్లు అన్నీ పక్కాగా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు బాగా చేయాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ను ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్ కు వచ్చే అధికారులు, సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కమిషనర్ వెంట తుడ, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్లు కష్ణారెడ్డి, శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, తుడ ఈ.ఈ. రవీంద్ర, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

అభివృద్ధి పనులకు ప్రణాళికలు : కమిషనర్

ప్రజలకు ఉపయోగకరమైన అభివద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని ఆటోనగర్, కష్ణారెడ్డి కాలని, అంబేద్కర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఉమా అజయ్, ఆరోగ్యశాఖ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక శాఖ అధికారులతో కలసి పరిశీలించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని, మురుగునీటి కాలువలు మరమ్మత్తులకు గురై నీరు రోడ్లపైకి వస్తున్నాయని, తాగునీరు ఒకే సమయంలో సరఫరా చేయాలని కోరారు.

ఎట్టకేలకు వినాయక సాగర్ షాపులు వేలం

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బొంతలమ్మ గుడి ఎదురుగా ఉన్న మున్సిపల్ షాపులకు ఎట్టకేలకు శుక్రవారం కాంట్రాక్టర్లు వేలంపాట పాడి షాపులను దక్కించుకున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ఈ షాపులు టెండర్లు పిలిచిన గుడ్ విల్ ధర అధికంగా ఉండడం వల్ల చాలామంది కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. కమిషనర్ మౌర్య చొరవతో గుడ్ విల్ ధర తగ్గించడంతో ఎట్టకేలకు కాంట్రాక్టర్లు షాపులను దక్కించుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి సేతు మాధవ్ చాంబర్లో వేలం పాటలను నిర్వహించారు. గేమ్ జోన్ టెండర్లు పిలవడంతో కాంట్రాక్టర్లు స్పందించలేదు గుడ్ విల్ ధర ఎక్కువ ఉండటంతోనే ఈ టెండర్లు తీసుకోలేదని తెలుస్తుంది. వినాయక సాగర్ వద్ద నిర్మించిన షాపులు మాత్రం కాంట్రాక్టర్లు వేలం పాట తీసుకోవడం వల్ల కార్పొరేషన్ ఖజానాకు 90 లక్షల ఆదాయం చేకూరింది.

తోపుడు బండ్లను తొలగించడం అన్యాయం

గుర్తింపు కార్డులివ్వాలని సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో ఏళ్ల తరబడి చిరు వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న తోపుడు బండ్ల వ్యాపారస్తులను మున్సిపల్ అధికారులు అర్థాంతరంగా కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా బలవంతంగా తొలగిస్తున్న తీరును నిరసిస్తూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద తోపుడు బండ్ల వ్యాపారస్తులు ధర్నా నిర్వహించారు. వారు చేసే వ్యాపార వస్తువులు, పండ్లు, కూరగాయలు, టిఫిన్ ముందు పెట్టుకొని నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం కన్నా మిన్నగా వ్యవహరిస్తుందేమో అని అనుకుంటే పేదల పక్షాన ముఖ్యంగా చిరు వ్యాపారులు చిన్న చిన్న వస్తువులను పెట్టుకుని ప్రజలకు సౌకర్యవంతంగా తక్కువ ధరలకు విక్రయిస్తున్న వారి పట్ల కూటమి నాయకులు దౌర్జన్యంగా వ్యవహరించడం, తోపుడుబండ్లను జేసీబీలతో, ట్రాక్టర్లతో బలవంతంగా తీసుకెళ్లడం సరైన విధానం కాదన్నారు. జనసేన నాయకుల పేర్లు చెప్పి ఎక్కడబడితే అక్కడ ఫుట్‌పాత్‌లపై ఇనుప బంకులు పెట్టేస్తున్నారని అన్నారు. దీని ప్రభావం తోపుడు బండ్ల వ్యాపారస్తుల పై పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో డబ్బులు తీసుకుని మొబైల్ క్యాంటీన్లు ఇష్టానుసారంగా పెడుతున్నారని చెప్పిన కూటమినేతలు నేడు వారు చేస్తున్నది కూడా అదే అని అన్నారు. మున్సిపల్ అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కమిషన్ల కోసం కక్కుర్తి పడకుండా తోపుడుబండ్ల వ్యాపారస్తులకు 2014 పార్లమెంటు చట్టం వీధి వర్తక వ్యాపారుల సంఘం చట్టం ప్రకారం గుర్తింపు కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ తో సిఐటియు నేతలు కందారపు మురళి, టి సుబ్రమణ్యం, కే వేణుగోపాల్, ఎన్ మాధవ కష్ణా, పి బుజ్జి, పి చిన్న చర్చలు జరిపారు. బుధవారం మున్సిపల్ అధికారులు, సంఘం నేతలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు రమేష్ బాల, తోపుడుబండ్ల వ్యాపారస్తుల సంఘం నేతలు సాయి, మురళి, మునిరత్నం, దాము, రామంజులు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, అశోక్, శోభ, మంజుల, రఘు, పవిత్ర, మాధవి తదితరులు పాల్గొన్నారు.

దాడులు మంచిది కాదు : పి.మురళి

వీధి విక్రయదారులపై దాడులను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి రాధాక్రిష్ణ మాట్లాడుతూ అధికార పార్టీ రౌడీ మూకలు వీధి విక్రయదారులపై దాడులు చేయడం మంచిది కాదన్నారు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. త్వరలోనే ఈ సమస్యను నూతన ఎస్పీ దృష్టికి తీసుకెళతామన్నారు.

తమ వస్తువులతో తోపుదుబండ్ల చిరువ్యాపారుల నిరసన

శ్రీసిటీలో 'ఆర్‌ఆర్‌ఆర్' వ్యవస్థపై సదస్సు

ప్రజాశక్తి -వరదయ్యపాలెం

స్థిరమైన వ్యర్థాల నిర్వహణ, వనరుల సామర్థ్యం ప్రాధాన్యతను నొక్కి చెబుతూ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , శ్రీసిటీతో కలిసి శుక్రవారం "రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్)–సర్క్యులర్ ఎకానమీ" అనే అంశంపై శ్రీసిటీలో సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏపీ పీసీబీ చైర్మన్ డాక్టర్ పి.కష్ణయ్య, తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సి.సెల్వం, పరిశ్రమల ప్రతినిధులు, అటవీ అధికారులు, పర్యావరణ నిపుణులు పాల్గొన్నారు.

శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ వర్తులాకార ఆర్థిక సూత్రాలను అవలంబించడంలో శ్రీసిటీ నిబద్ధతను పునరుద్ఘాటించారు. వ్యర్థాలను తగ్గించడానికి, వనరుల పరిపూర్ణ వినియోగానికి శ్రీసిటీలో స్థిరమైన పారిశ్రామిక పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం తాము చేపడుతున్న పలు బాధ్యతాయుత వ్యర్థ నిర్వహణ చర్యలలో అత్యాధునిక రీసైక్లింగ్ కేంద్రం ఒకటిగా పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి నమూనాను రూపొందించడానికి పైసూత్రాలను అనుసరించమని పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు. కొన్ని పరిశ్రమలు వాటి వ్యర్థాలను సమీప అటవీ ప్రాంతాలు, నీటి వనరులలో పారవేస్తున్నట్లు వచ్చిన మీడియా కథనాలను ఉటంకిస్తూ, తగు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. కృష్ణయ్య మాట్లాడుతూ వ్యర్థాలను పారవేసే ఏజెన్సీలు నిబంధనలకు ఖచ్చితంగా కట్టుబడి ఉండేలా చూసుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులికాట్ సరస్సు పరీవాహక ప్రాంతంలో శ్రీసిటీ ఉన్నందున దాని గొప్ప జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం పరిశ్రమలకు అదనపు బాధ్యతని పేర్కొన్నారు. సి.సెల్వం మాట్లాడుతూ అడవుల్లో వ్యర్థాలను పారవేయడం జీవవైవిధ్యాన్ని, పర్యావరణ సమతుల్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. మిచిగాన్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్. సుధాకర్ జి.రెడ్డి తన వర్చువల్ ఉపన్యాసంలో సుస్థిరత , వ్యర్థాల నిర్వహణకు సంబంధించి అమలులో వున్న ప్రపంచ అత్యుత్తమ పద్ధతులను వివరించారు. శ్రీసిటీ పరిశ్రమలకు చెందిన 100 కు పైగా మానవ వనరులు, పర్యావరణం, ఆరోగ్యం, భద్రత మేనేజర్లు సదస్సులో పాల్గొన్నారు.

27న ఎస్వీసిసి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - క్యాంపస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సీడ్‌ఆఫ్, డిఆర్డిఎ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని స్థానిక బాలాజీ కాలనీలో ఉన్న ఎస్వీసిసి డిగ్రీ కళాశాలలో సోమవారం 27న ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఆర్.లోకనాథం తెలిపారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన శ్రీరామ్ ఫార్చ్యూన్, ముత్తూట్ గ్రూప్ , అరీఎస్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ మొదలగు కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు పదవ తరగత, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువతీ, యువకులు అర్హులు అన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ, యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హత సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్, బయోడేటా ఫామ్ తో పాటు కింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా నమోదు చేసుకొని కచ్చితంగా అడ్మిట్ కార్డు తో జాబ్ మేళాకు హాజరుకావాలని ఆర్. లోకనాథం వివరించారు. మరిన్ని వివరములకు 918074919939 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

'శ్రీహరి మెడికల్స్' లో 20శాతం డిస్కౌంట్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహరి మెడికల్స్ రెండవ బ్రాంచ్ ను నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎంఆర్ పల్లి సర్కిల్ సమీపంలోని ఐసీఐసీఐ బ్యాంకు ఎదురుగా ఏర్పాటు చేసిన బ్రాంచ్ వద్ద ఆయన మాట్లాడుతూ తిరుపతిలో శ్రీవారి పాదాల చెంత అతి పెద్ద హోల్‌సేల్ అండ్ రిటైల్ మెడికల్ స్టోర్స్ శ్రీహరి మెడికల్స్ 2వ బ్రాంచిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ మెడిసిన్స్ తో పాటు బేబీ కేర్, ఇతర సర్జికల్ ఐటమ్స్ అన్ని దొరుకుతాయి అన్నారు. శ్రీహరి మెడికల్స్ పార్టనర్స్ మాట్లాడుతూ తిరుపతిలో అతి తక్కువ కాలంలో రెండో బ్రాంచ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. బేబీ ఫుడ్ ప్రొడక్ట్స్, చిన్నపిల్లలు ఆడుకునే వస్తువులు, వాకర్స్, ఊయల, స్ట్రోలర్స్, చిన్నపిల్లల బర్త్డే గిఫ్ట్ ఐటమ్స్ మొదలైన లభిస్తాయన్నారు. దేశంలో దొరికే అన్ని రకాల మందులు తమ వద్ద దొరుకుతాయని వెల్లడించారు. అన్ని రకాల మందులు సరసమైన ధరలకు, 20శాతం డిస్కౌంట్‌తో దొరుకుతాయన్నారు. ఫ్రీ హోమ్ డెలివరి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, డాక్టర్ వెంకట ముని, షోరూం పార్ట్నర్స్ వంశి అబ్బూరి, శ్రవణ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు భద్రత...ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - గూడూరు టౌన్

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని టి.ప్రసన్నకుమార్ అన్నారు. ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివప్రసాద్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఝాన్సీరాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్. బి. పీరకుమార్, లక్ష్మీ హిమబిందు పాల్గొన్నారు.

ఎన్జీవో అధ్యక్షులుగా టి.కృష్ణయ్య

ప్రజాశక్తి - వాకాడు

వాకాడు తాలూకా ఎన్జీవో అధ్యక్షుడిగా (ఫార్మాసిస్ట్) తిరుమూరు. కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా (రెవెన్యూ ఇన్స్పెక్టర్) అఖిల్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా యనమల. శంకర్, జాయింట్ కార్యదర్శిగా ఎంబేటి. హరిబాబులు ఎన్నికయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రంలో ఉన్న ఇరిగేషన్ ఇన్స్పెక్షన్ బంగ్లాలో జాయింట్ యాక్షన్ కమిటీ ఎలక్షన్ ఆఫీసర్స్ జనార్ధన్, గిరిబాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వేము దినకర్ పర్యవేక్షణలో కార్యవర్గాన్ని నియమించారు.

బిఎంజి గోల్డ్ కంపెనీ ప్రారంభం

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు ఐసిఎస్ రోడ్డు పాత కూరగాయల మార్కెట్ పక్కన బి.ఎం.జి గోల్డ్ కంపెనీని నూతనంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ప్రారంభించారు. కుదువలో ఉన్న బంగారాన్ని ఆరోజు బంగారం రేటును బట్టి విడుదల చేసి కొనుగోలు చేస్తారన్నారు. గూడూరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ముద్దు కష్ణన్, జీఎం పాండి దొరై, అడ్వకేట్ మోహన్ సెల్వం, స్టేట్ హెడ్ వేల్మురుగన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతి సిటి

తిరుపతి సమీపంలో ముండ్లపూడి, పొరకపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్ ఇఇ వి.చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. రేణిగుంట నుంచి తిరుపతి లైన్ మార్చుట వల్ల శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఉన్నత వేదవిద్య అభ్యాసానికి అవకాశాలు

ప్రజాశక్తి - క్యాంపస్

ఉన్నత వేద విద్య అభ్యాసానికి వేద విశ్వ విద్యాలయం కల్పిస్తున్న అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య రాణి సదాశివమూర్తి తెలిపారు. వేద విశ్వ విద్యాలయంలో 21 రోజుల పాటు కృష్ణ యజుర్వేద విభాగం ఆధ్వర్యంలో త్రైత్తిరీయ వర్ణక్రమాభ్యాసం వర్కుషాపు జరిగింది. ఈ కార్యక్రమంలో తారకరామకుమార, సత్యవాగీశ్వర, శ్రీరామ ఘనాపాఠీలు ప్రసంగించారు. రిజిస్ట్రార్ చేతుల మీదుగా వర్ణక్రమ ప్రకాశినీ గ్రంథావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణ ఘనపాఠీ, డాక్టర్ పురుషోత్తమాచార్య ఘనపాఠీ పాల్గొన్నారు.

జేవివి ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఓం సాయిరాం చారిటీస్ వృద్ధ ఆశ్రమం నందు జే.వి.వి.ఉపాధ్యక్షులు చెంచు నారాయణ కుమారుడు నీలేష్ పుట్టినరోజు సందర్భంగా వద్దులకు భోజనాలు పంపిణీ చేశారు. అనంతరం చెంచు నారాయణ మాట్లాడుతూ గతంలో జే.వి.వి ఆధ్వర్యంలో ఈ ఆశ్రమం నందు రూములు నిర్మించామని , వృద్ధులకు అవసరమైనటువంటి అన్ని వసతులు సమకూర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పురుషోత్తమరావు, రామమోహన్ పాల్గొన్నారు.

2న ఉచిత వివాహ పరిచయ వేదిక

ప్రజాశక్తి - గూడూరు టౌన్

అఖిలభారత బ్రాహ్మణ కళ్యాణపాధ్యాయ వివాహ సమాచార కేంద్రముల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 తేదీ తిరుపతి కంచి పాదుక మండపంలో బ్రాహ్మణుల ఉచిత వివాహ పరిచయ వేదిక, సామాజిక షష్టిపూర్తి నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శేషగిరిరావు వెల్లడించారు.నెల్లూరు జిల్లాలోని బ్రాహ్మణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిమెళ్ళ శివకుమార్, శ్రీనివాసులు, పురుషోత్తం పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని కోటవీధిలో నివసిస్తున్న టీడీపీ కార్యకర్త బాలాజీ మతి చెందాడు. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి నివాళి అర్పించారు. గూడూరు టిడిపి పార్టీ తరపున 25 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందచేశారు.తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి , మట్టం మురళీ ,నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ ప్రగతిలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి -కోట జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ ప్రగతి విద్యాసంస్థల లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఓటరు దినోత్సవం గురించి విద్యార్థులు ఆంగ్లంలో చాలా చక్కగా మాట్లాడారు. అనంతరం శ్రీ ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి.కిషోర్ విద్యారులకు ప్రజాస్వామ్యం గురించి, ప్రజాస్వామ్యం లో ఓటు ప్రాముఖ్యత గురించి వివరించారు. విజేతలకు జాతీయ ఓటరు దినోత్సవం రోజున బహుమతి ప్రదానం చేస్తారని తెలియజేశారు.

బాలసుబ్రమణ్యం అయ్యంగార్ ప్రమాణస్వీకారం

తిరుపతి సిటి : వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ సిఆర్ రాజన్ సమక్షంలో కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా జనసేన పార్టీ ముత్యాలరెడ్డిపల్లి అధ్యక్షులు బాలసుబ్రమణ్యం అయ్యంగార్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన అధినేత పవన్‌కల్యాణ్‌కు, ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలిపారు.

భాషలు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకలు

ప్రజాశక్తి - క్యాంపస్

'భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకలు భారతీయ భాషలు' అని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. భారతీయ భాషాసంఘం, జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం, ఎబిఆర్ఎస్ఎమ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్యులో 'భారతీయ భాషల సంగమం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును వర్సిటీ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐజర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంతను భట్టాచార్య మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతి సాధిస్తున్నటువంటి జపాన్ ,జర్మనీ, చైనా, ఫ్రాన్స్ వంటి దేశాలలో మాతభాషలోనే నేటికీ విద్యాబోధన జరుగుతుందని, కావున మాతభాషలోనే విద్యాభ్యాసం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ఎన్ఎస్యు విసి ఆచార్య జిఎస్ఆర్ కష్ణమూర్తి మాట్లాడుతూ భారతీయ భాషలు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, ఒక భాష నుంచి ఇంకొక భాషకి అనుసంధానం ఉందని



పేర్కొన్నారు. ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంతా లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశంలో అనేక భాషలు ఉన్నప్పటికీ వీటన్నిటికీ మూలముగా సంస్కత భాష ఉందని, అనాది నుంచి కూడా భారత దేశంలో వివిధ భాషల మధ్య అనుసంధానం ఉందని, భారతదేశం విశ్వ గురువుగా కావాలంటే వికసిత భారత సాధించాలంటే మాతభాషకి ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన వేదిక్ వర్సిటీ విసి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ భారతదేశంలో దాదాపు 2000 భాషలు ఉన్నాయని, అయితే వీటిలో 590 భాషలు ఇప్పటికీ మనుగడలో ఉన్నాయని వీటిలో అనేక భాషలకు మాండలీకాలు ఉన్నాయని, ప్రపంచంలో అతి పురాతనమైనటువంటి భాష సంస్కతమేనని పేర్కొన్నారు. ఎస్వీయు ఇంచార్జీ విసి ఆచార్య సి హెచ్ అప్పారావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో మాతభాషకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చారని, తద్వారా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో కష్టతరమైన విషయాలను సులువుగా అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. మహిళా వర్సిటీ ఇంచార్జీ విసి ఆచార్య ఉమా మాట్లాడుతూ ఏ భాషకైనా మూలం స్త్రీలేనని తమకు తెలిసిన భాషలలో విషయాన్ని సరళంగాను సులువుగా తెలియజేయగలరన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు అధ్యక్షులు ఏబిఆర్ఎస్ఎం ఎపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఆచార్య వైవి రామిరెడ్డి, సదస్సు డైరెక్టర్ ఆచార్య గణపతి బట్, కన్వీనర్ డాక్టర్ బుల్లిదాస్, కో కన్వీనర్ డాక్టర్ కుమార్ పాల్గొన్నారు.

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

జిల్లావ్యాప్తంగా పశువైద్య శిబిరాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

జిల్లా వ్యాప్తంగా పశుసంవర్ధక శాఖాధికారులు శుక్రవారం పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. గురువారం 'ప్రజాశక్తి' దినపత్రికలో 'పాడిపై మరణ మదంగం' అన్న కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పశుసంవర్ధక శాఖా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డి ఉమామహేశ్వరి జిల్లాలోని 34 మండలాల్లో శిబిరాలను నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. ఆ మేరకు నిర్వహించిన శిబిరాలను 10186 మంది పాడి రైతులు సద్వినియోగం చేసుకున్నారు. పశు మరణాలు ఎక్కువగా చోటు చేసుకున్న తొట్టంబేడు మండలంలోని చియ్యవరం, కాపుగున్నేరి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన పశువైద్య

శిబిరాలను శ్రీకాళహస్తి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్వీ శ్రీకాంత్ బాబుతో కలిసి ఆమె సందర్శించారు. జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన 301 శిబిరాల్లో 65498 పశువులు, 3977 దూడలు, 73837 గొర్రెలు, మేకలు, 7523 కోళ్లకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ శిబిరాల్లో రైతులకు పశువుల యాజమాన్య పద్ధతి పై అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులాలు, బహు వార్షిక పశుగ్రాసాల సాగు పథకాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. చియ్యవరం గ్రామంలో పాడి రైతులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యాధికారులు ఉష, రవీంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమికి సకాలంలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -తిరుమల

ఫిబ్రవరి 4న తిరుమలలో మినీ బ్రహ్మోత్సవం తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్ర వారం అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరిలతో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఈవో సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు

తీసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్లను టిటిడి ఈవో పరిశీలించారు. రథసప్తమి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప స్వామి ఊరేగుతారు. ప్రతి సంవత్సరం శుక్ల పక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని ఘనంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్, టిటిడి సిఈ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

వేగంగా మహా శివరాత్రి పనులు

ఫిబ్రవరి 21 నుంచి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మార్చి ఆరో తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఇందుకోసం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 21న కన్నప్ప ధ్వజారోహణం, 22 స్వామి వారి ధ్వజారోహణం, 23న భూత సుఖ వాహన సేవ, 24న రావణ మయూర వాహనం, 25న శేష వాహనం, 26 మహాశివరాత్రి, 27 రథోత్సవం, తెప్పోత్సవం, 28

కల్యాణోత్సవం, మార్చి 1న సభాపతి కల్యాణం, రెండో తేదీ కైలాసగిరి ప్రదక్షిణం, మూడవ తేదీ స్వామివారి ధ్వజావరోహణం, నాలుగున పల్లకి సేవ, ఐదో తేదీ ఏకాంత సేవ, ఆరో తేదీ ఉత్సవ మూర్తులకు శాంతి అభిషేకాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన గోపురాలకు రంగులు వేసే పనులు ప్రారంభమయ్యాయి. వాహనాలకు మెరుగులు పెడుతున్నారు. సన్నిధి వీధిలో 40 అడుగుల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

సాగరమాల రోడ్డు పనులను వేగవంతం చేస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి -కోట

సాగరమాల రోడ్డు పనుల్లో భాగంగా నాలుగో ప్యాకేజీని నాయుడుపేట నుండి తూర్పు కనుపూరు వరకు జరుగుతున్న రోడ్డు పనులను వేగవంతం చేస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం కోట మండలంలోని చంద్రశేఖరపురం పరిధిలో ఉన్న ఆప్కో ఇంటెర్టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వద్ద సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాయుడుపేట నుండి తూర్పు కనుపూరు వరకు 35 కిలోమీటర్ల దూరం వరకు 960 కోట్లు రూపాయల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం ఆయా పనులు పది శాతం పూర్తయిందని, పనులు కూడా ప్రస్తుతం చాలా ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్, సాగరమాల ప్రాజెక్టు అధికారులు, కాంట్రాక్టర్లు శివ కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, దిలీప్ సింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నియోజకవర్గంలోని పలువురు యువకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి తలపా దామోదర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జగ్గరాజుపల్లికి చెందిన యానాది నవీన్, ముద్దమూడికి చెందిన లోకేష్, ఎం వెంకటేశ్వరరావులు ఉన్నారు.

మామిడికి మంచు దెబ్బ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

వడమాలపేట, పుత్తూరు మండలాల పరిధిలో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రెండు మూడేళ్లుగా పూత ఆలస్యంగా వస్తోంది. ఈ సారీ మామిడికి మంచుపూత ప్రభావంతో పూత కానరాకపోవడంతో రైతులు దిగులు పడుతున్నారు. దీనికితోడు తెగుళ్లబారిన పడి రైతులు నష్టపోతూనే ఉన్నారు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లోనే మామిడి పూతలు ఏర్పడి, జనవరిలో పిందెలుగా మారి, ఏప్రిల్ నెలలో దిగుబడి మొదలవుతుంది. అయితే వరుస తుపాన్ల ప్రభావం, మంచు వల్ల భూమిలో తడి శాతం ఎక్కువై పూత తగ్గి, దిగుబడి తగ్గుతుందేమోననే దిగులు అన్నదాతను పీడిస్తోంది. పుత్తూరు మండలంలో 200 ఎకరాలు, వడమాలపేటలో 5,500 ఎకరాలు, విజయపురంలో 2వేల ఎకరాలు, నారాయణవనంలో 350 ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారు. అయితే వాతావరణం అనుకూలించక పూత రాకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలయ్యింది. మామిడి పూత బాగా రావాలంటే ఉద్యావన వన శాఖ అధికారులు కల్పిస్తున్న అవగాహనతో మందులు వేయాలని వెంకట సౌజన్య సూచించారు.

కానరాని పూతతో రైతన్న దిగాలు

సస్యరక్షణ చేపట్టండి : బి.దశరథరామిరెడ్డి

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

మామిడి రైతులు పూత, పిందె దశలలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడిని సాధించవచ్చుని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి దశరథరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏ.రంగంపేట గ్రామంలో మామిడిలో పూత, పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ పద్ధతుల పైన రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మామిడి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. మామిడిలో డిసెంబర్, జనవరి మాసాలలో కురిసిన వర్షాలు, రాత్రి, పగటి ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం పూత రావడానికి అనుకూలంగా లేవన్నారు. సరైన యాజమాన్య పాటించక పోవడం, ఎరువులు సరైన మోతాదుల్లో చెట్లకు అందించక పోవడమే కారణమని అన్నారు. రైతులు 13:0:45 (మల్టి-కె)-10 గ్రా., ఫార్ములా 4 సూక్ష్మ దాతు మూలకాలమిశ్రమం 2 గ్రా., క్లోరో పైరిఫాస్ 50శాతం ఇసి -2ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. దీనివల్ల నిద్రావస్థలో ఉన్న మొగ్గ, పూ మొగ్గగా మారే అవకాశం ఎక్కువ శాతం ఉంటుందని తెలిపారు. పూత వచ్చిన తోటలలో పూతను తేనె మంచు పురుగు, అంత్రక్నోస్ తెగుల్లు ఆశించకుండా నివారణకు మందులు పిచికారీ చేయాలన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడటం వలన మధ్య దళారుల ప్రమేయం లేకుండా సంఘం ద్వారా మార్కెట్ లో అన్ని రకాల ఉద్యాన పంటలను మంచి ధరలకు అమ్ముకోవచ్చని, మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఆమ్చుర్, మామిడి తాండ్ర, మామిడి ఒరుగులు, ఊరగాయలు వంటి వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకోవచ్చని, కలెక్షన్ సెంటర్లను నిర్మించి మామిడి కాయలను వాషింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ చేసి అధిక ధరకు అమ్ముకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఉద్యాన అధికారి ఎస్.శైలజ, సర్పంచ్ ఎర్రయ్య పాల్గొన్నారు.

మంత్రి కొల్లును కలిసిన మయూర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముక్కంటి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట నియోజకవర్గాల ప్రజల కోసం శ్రీకాళహస్తిలో నిర్మించిన ఎంజీఎం ఆసుపత్రిని ఒకసారి సందర్శించాలని కోరారు. అదేవిధంగా త్వరలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

డిడిఇ పరీక్షా కేంద్రాల కేటాయింపుపై విచారణ జరపాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం డిడిఈ పరీక్ష కేంద్రాల కేటాయిపు లో జరిగిన అవినీతి పై విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ ఆచార్య అప్పారావుకు వినతిపత్రం ఇచ్చారు. యుజిసి నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాలను ప్రైవేట్ కళాశాలల్లో నిర్వహించకూడదని, కేవలం ప్రభుత్వ కళాశాలల్లోనే నిర్వహించాలని పేర్కొన్నారు. విచ్చలవిడిగా ప్రైవేట్ కళాశాలల్లో డిస్టెన్స్ పరీక్షలకు అనుమతి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అదనంగా కేటాయించిన 12 ప్రైవేట్ సెంటర్ల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరేంద్ర, వినోద్, గోపి, వెంకటేష్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఏడుగురికి జరిమానా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురు ద్విచక్ర వాహనదారులకు టూ టౌన్ పోలీసులు జరిమానా విధించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం టూ టౌన్ పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించగా ఏడుగురు ద్విచక్రవాహనదారులు మద్యం తాగినట్లు రుజువు కావడంతో అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ. 70 వేలు జరిమానా విధించారు. వీరు మరో మారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడితే జైలు తప్పదని సీఐ వెంకటేశు హెచ్చరించారు.

లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి తిరుపతి సిటీ

అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం తిరుపతిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు అమర్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న షేక్ ముబారక్ (26) ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడి, అధిక అప్పులు చేశాడు. ఆ అప్పుల భాద తాళలేక తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేటు హెూటల్లో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. లాడ్జి సిబ్బంది గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మతుడు తండ్రి మహమ్మద్ అలీ ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లైసెన్సులు లేని మెడికల్ దుకాణంపై కేసు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఏర్పేడు మండల కేంద్రంలో లైసెన్సు లేకుండా నడుపుతున్న ఓ మెడికల్ దుకాణంపై శ్రీకాళహస్తి డ్రగ్ ఇన్స్పెక్టర్ శాంతి గురువారం కేసులు నమోదు చేశారు. టీ.జనార్ధన్ అనే వ్యక్తి అనుమతి లేకుండా మందులు విక్రయిస్తున్నారని తెలుసుకున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ శాంతి ఆ మేరకు తన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. సుమారు 46 రకాల మందులు స్వాధీనపర్చుకున్నారు, అనంతరం కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు.

తిరుత్సవ-2025 ఐఐటి త్రీడి మ్యాప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ఏర్పేడు ఐఐటీలో ఫిబ్రవరి 21 నుండి 23 వరకు జరగబోయే టెక్నో కల్చరల్ ఫెస్ట్ తిరుత్సవ 2025 కోసం క్యాంపస్ యొక్క ఇంట్రాక్టివ్ త్రీడీ మ్యాప్ ను విద్యార్థులు ఆవిష్కరించారు. ఐఐటి స్వయంప్రతిపత్తి సంస్థగా స్థాపించి దశాబ్దానికి చేరువలో ఉన్నందున మూడు రోజులు వార్షిక టెక్నో కల్చరల్ ఫెస్ట్ నిర్వహించనుంది. సాంకేతిక పోటీలు, సాంస్కతిక ప్రదర్శనలు, వర్క్ షాప్లు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా డాక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఈ నెల జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్ ఎంపికయ్యారు. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు - 2024 క్రింద ఈ పురస్కారం వారిని వరించింది. జిల్లా కలెక్టర్‌తో పాటుగా జిల్లా ఎస్.పి వి. హర్షవర్ధన్ రాజుఉత్తమ ఎస్పీ గా బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు 2024 కింద ఎంపిక అయ్యారు. వీరితో పాటుగా 122-వెంకటగిరి అసెంబ్లీ నియోజక వర్గ ఈ.ఆర్.ఓ బి.సుధారాణి ఉత్తమ ఈఆర్ఓ గా, తిరుపతి అర్బన్ తహసిల్దార్ భాగ్యలక్ష్మి 167- తిరుపతి నియోజవర్గం వారు ఉత్తమ ఏ.ఈ.ఆర్.ఓ గా, తిరుపతి నుండి బిఎల్వో ఆర్. జ్యోతి, సత్యవేడు నుంచి ఎస్. పార్వతి ఉత్తమ బిఎల్వో లుగా పురస్కారాలను అందుకోనున్నారు. వీరికి శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారాలు- 2024 ప్రదానం జరుగుతుంది.

అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

మండల మీట్‌లో ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రపురం

మండలంలోని గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యాధికారులు సీజనల్ వ్యాధులు నివారణకు గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. జడ్పిటిసి వల్లేటి ఢిల్లీ రాణి మాట్లాడుతూ వేసవిని దష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని, వీధి దీపాలను ఏర్పాటుకు పంచాయతీ కార్యదర్శులు కషి చేయాలన్నారు. మండలంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు పొందుతున్న మంచానికి పరిమితమైన లబ్ధిదారులను ప్రత్యేక వైద్య బందం పరిశీలిస్తున్నదని తెలిపారు. తిరుపతి - అనుప్పల్లి మార్గంలో మధ్యాహ్న సమయంలో బస్సు సౌకర్యం లేదన్నారు. తహశీల్దార్ కే వెంకటరమణ,ఎంఈఓ లు మార్కండేయ నాయుడు, జయ వేలు, ఏఈలు పవన్ రాజు, ఎత్తి రాజులు పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగర పరిధిలోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ పై హైదరాబాద్ కు చెందిన అంబిషన్స్ కెరీర్ కౌన్సిలర్స్ వారు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి దాదాపు 300 మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌కు హాజరు అయ్యారు. ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. వీరికి నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మునిరత్నం, అంబిషన్స్ డైరెక్టర్స్ సాయిరామ్ నాగారం, అర్జున్ బతిని ఇటువంటి టాలెంట్ టెస్టులు విద్యార్థులకు కెరీర్ అభివద్ధిలో ఉపయోగపడతాయన్నారు.